# అన్నిటికి నిదె పరమౌషధము

||ప|| అన్నిటికి నిదె పరమౌషధము | వెన్నుని నామము విమలౌషధము

|| చ|| చిత్త శాంతికిని శ్రీపతి నామమె | హత్తిన నిజ దివ్యౌషధము |

మొత్తపు బంధ విమోచనంబునకు | చిత్తజ గురుడే సిద్ధౌషధము

|| చ|| పరిపరి విధముల భవరోగములకు | హరి పాద జలమె యౌషధము |

దురిత కర్మముల దొలగించుటకును | మురహరు పూజే ముఖ్యౌషధము

|| చ|| ఇల నిహ పరముల నిందిరా విభుని | నలరి భజింపుటె యౌషధము |

కలిగిన శ్రీ వేంకటపతి శరణమె | నిలిచిన మాకిది నిత్యౌషధము ||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla